గణపయ్యకు ఘనంగా వీడ్కోలు

• తాండూరులో అంబరాన్నంటిన నిమజ్జన వేడుకలు • కన్నుల పండువగా శోభాయాత్ర • అడుగడుగునా భక్తుల నీరాజనం • దారి పొడవునా నృత్యాల హోరు

వినాయక నిమజ్జనోత్సవంలో కళాకారుల ఆటపాట, మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి. వేదికపై ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తదితరులు

తాండూరు, సెప్టెంబర్ 11: ఐదు రోజులు ఘనమైన పూజలందుకున్న గణపయ్యకు బుధవారం భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. రంగు రంగుల కాగితాలు, పూలు, విద్యుద్దీపాలతో అలంకరించిన వాహనాల్లో వినాయక విగ్రహాలను ఉంచి కన్నుల పండువగా శోభయాత్ర నిర్వహించారు. దారి పొడవునా భజనలు, బ్యాండు చప్పుళ్లు, నృత్యాల హోరుతో వైభవంగా సాగిన వినాయక నిమజ్జనంలో అడుగడుగునా గణపయ్యకు భక్తులు నీరాజనం పలికారు. జై గణపతి...జై జై గణపతి.., గణపతి బొప్ప మోరియా ఆదాలడ్డూ కాలియా అంటూ భక్తులు, యువతీయువకుల నినాదాలు మిన్నంటగా తీన్మార్ డ్యాన్సు లు, ప్రత్యేక డోల్, బ్యాండ్, డప్పుల చప్పుడ్లతో పాటు అతివల కోలాటం, చిన్నారుల కేరింతల నడుమ విఘ్నేశుడిని వాగులు, చెరువులు, బావుల్లో నిమజ్జనం చేసి 'పోయిరా గణపయ్యా పోయిరా' అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు.

హిందూ ఉత్సవ కేంద్ర సమితి తాండూరు శాఖ ఆధ్వర్యంలో సామూహిక వినాయక నిమజ్జన మహోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన సామూహిక వినాయక నిమజ్జనోత్సవ కార్యక్రమం గురువారం తెల్లవారు జామువరకు కొనసాగింది. పట్టణంలోని కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక ఊరేగింపు సంబరాలు అంబరాన్నంటాయి. వినాయక మండపాల నిర్వాహకులు పెద్ద ఎత్తున సంస్కృతిక



కార్యక్రమాలు, కోలాటాలు, భక్త జన మండలి సభ్యులతో భజనలు, బోనాలు, యువకుల కేరింతల మధ్య వినాయక నిమజ్జనం శోభాయామానంగా కొనసాగింది. సామూహిక నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించేందుకు తాండూరు పట్టణంతో పాటు డివిజన్ పరిధిలోని తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్, కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్‌తో పాటు జిల్లాలోని పలు మండలాల ప్రజలు భారీగా తరలి రావడంతో రోడ్లు జనసంద్రంగా మారాయి. పట్టణంలోని గంజ్ కూడలి (మర్రి చెట్టు) వినాయకుల సామూహిక ఊరేగింపు ప్రారంభమై గాంధీచౌక్, భద్రేశ్వర చౌక్, మార్వాడీ బజార్, రైల్వే స్టేషన్, శాంతిమహాల్ చౌరస్తా, వినాయక చౌక్, ఇంద్రాచౌక్, అంబేద్కర్ చౌక్‌ల మీదుగా యాలాల మండలం కోకట్ (నిమజ్జన స్థలం) వరకు భారీ ఎత్తున వినాయక విగ్రహాల ఊరేగింపు కొనసాగింది. నిమజ్జనం సందర్భంగా భక్తులు, యువకులు, చిన్నారులు, మహిళలు గణపతి బప్పా మోరియా అంటు గులాల్ (రంగులు) చల్లుకుని ఒకరికొకరు నిమజ్జనోత్సవ ఉత్సాహాన్ని ప్రదర్శించి గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలికారు. నిమజ్జనోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్, హిందూ ఉత్సవ కేంద్ర సమితి అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి పట్లోళ్ల నర్సింహంలుతో పాటు రాజకీయ పార్టీల నేతలు, పట్టణ పురప్రముఖులు భద్రేశ్వర చౌక్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై నుంచి పూలు, రంగులు చల్లుతూ వినాయకులకు ఘనస్వాగం పలుకుతూ వీడ్కోలు చెప్పారు. నిమజ్జన మహోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా, ప్రశాంతమైన వాతావరణంలో వినాయకుల నిమజ్జనం జరిగేందుకు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, డీఎస్పీ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 350 మంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించారు. భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండా మున్సిపల్, రెవెన్యూ, వైద్యారోగ్యశాఖ, అగ్నిమాపక అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

వినాయకుడి లడ్డూ వేలం పాట

కులకచర్ల: కులకచర్ల మండల పరిధిలోని కాలోని తండాలో వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా బుధవారం తండాలో లడ్డూకు వేలవ పాట నిర్వహించారు. తండాకు చెందిన పరిగి నియోజకవర్గం సేవాలాల్ సేనా అధ్యక్షుడు భాస్కర్‌నాయక్ రూ. 26,600లకు లడ్డూను వేలంలో చేజిక్కించుకున్నాడు. వినాయకుడి లడ్డూను వేలంలో తీసుకోవడం చాలా ఆనందంగా ఉండదని భాస్కర్‌నాయక్ తెలిపారు.

వికారాబాద్ నియోజకవర్గంలో...

వికారాబాద్: వికారాబాద్ నియోజకవర్గంలోని వికారాబాద్, మోమిన్‌పేట, కోట్‌పల్లి, బంట్వారం, ధారూరు, నవాబుపేట, మర్పల్లి మండలాల్లోని ఆయా గ్రామాల్లో భక్తులు వినాయకులను నిమజ్జనం చేశారు. మండపాల నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువత, చిన్నారులు గణపయ్యలకు ప్రత్యేక పూజలు చేశారు. చివరి రోజున లడ్డూ వేలం నిర్వహించి అధికంగా పాట పాడిన వారు దక్కించుకున్నారు. వినాయక మండపాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తి పాటలతో స్వామివారిని గ్రామంలో ఊరేగించడంతో గ్రామస్తులు పూజలు చేశారు. అనంతరం సమీపంలోని శివారెడ్డిపేట, ఎబ్బనూరు,సర్పన్‌పల్లి, సోమారం తదితర చెరువులు,కుంటల్లో నిమజ్జనం చేశారు.

మతసామరస్యం చాటిన ముస్లింలు

పాత తాండూరు గడిలో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహం నిమజ్జనం తిలకించేందుకు వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. హిందూ, ముస్లీంలు కలిసి గణపయ్య నిమజ్జనంను ఘనంగా నిర్వహించి మత సామరస్యాన్ని చాటారు. గడి ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ముస్లీంలు నిలబడి వినాయకుడిపై పువ్వులు చల్లుతూ ఘన స్వాగతం పలుకుతూ వీడ్కోలు చెప్పారు. పోలీస్ అధికారులు అక్కడే ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనానికి సహకరించిన హిందూ, ముస్లిం ప్రజలకు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, సీఐ సంతోశ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మహత్యలు వద్దు.. బతికి సాధించాలి

విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న హర్షవర్ధన్

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 11 : మానసిక ఒత్తిడికి గురై ఎవరూ ఆత్మహత్యలు చేసుకోరాదని, జీవితంలో బతికి సాధించాలని పీహెచ్‌సీ వైద్యులు హర్షవర్ధన్ అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 9,10వ తరగతి విద్యార్థులకు ఆత్మహత్యలు, వాటి వల్ల కుటుంబ సభ్యులకు కలిగే కష్టనష్టాలపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్షణికావేశంలో కొందరు, తీవ్రమైన ఒత్తిడికి గురై మరికొందరు ఆత్మహత్యలు చేసుకుంటారని, దీనివల్ల వారిపై ఆధారపడి జీవించే వారు రోడ్డున పడుతారన్నారు. అంతకు ముందు ఆత్మహత్యలపై వెబినార్‌లో ప్రసార మైన నిపుణుల సూచనలు, సలహాలను విద్యార్థులకు చూపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీహెచ్‌వో శివరాజ్, సూపర్‌వైజర్ నర్సమ్మ, ఏఎన్‌ఎం శ్రీలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండారెడ్డి పల్లిలో రక్తదాన శిబిరం

కొడంగల్, సెప్టెంబర్ 11: మున్సిపల్ పరిధిలోని కొండారెడ్డిపల్లిలో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేయడం ఆరోగ్యానికి కూడా ఎంతో మేలన్నారు. ఎటువంటి అపోహలకు పోకుండా రక్తదానం చేసి, బాధితులకు సాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, మహేష్ యాదవ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

■ ఏక్ పేడ్ మాకే నామ్ ..

కొడంగల్, సెప్టెంబర్ 11: స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈవో రాంరెడ్డి పర్యవేక్షణలో బుధవారం ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్యామలమ్మ మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మ పేరుపై మొక్కను నాటడమే కాకుండా సంరక్షించి చెట్టుగా ఎదిగే వరకు కాపాడాలని, అదే తమ తల్లికి అందించిన గౌరవంగా పేర్కొన్నారు. అమ్మంటే ప్రతి ఒక్కరికీ ప్రీతి అని అదేవిధంగా చెట్లను పెంచుకోవడంలో అదే ప్రీతిని కనబరచాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్రీవాణి, డ్రాయింగ్ మాస్టర్ తిరుమలేశ్, పీడీ సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ వెంకటాచలం పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్యకు నివాళులు

పరిగి, సెప్టెంబర్ 11 : ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన పరిగి మండలం కాళ్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.వెంకటయ్యకు పలువురు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం పాఠశాల ఆవరణలో జరిగిన సంతాపసభలో మండల నోడల్ అధికారి గోపాల్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఫిలిప్స్, వెంకటయ్య కుమారుడు భరత్ చంద్ర, ఉపాధ్యాయులు రాకేష్, శ్రీనివాస్, గంగాధర్, పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ అధ్యక్షుడు బుగ్గయ్య, ప్రధాన కార్యదర్శి రాకేశ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామాంజనేయులు, మంచన్‌పల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జంగయ్య, గ్రామ పెద్దలు జంగయ్య, విద్యార్థులు వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను పలువురు కొనియాడారు.

బస్సు ఆలస్యంపై ఉపాధ్యాయుల నిరసన

పరిగి, సెప్టెంబర్ 11: పరిగి నుంచి మహబూబ్‌నగర్ వెళ్లే బస్సు ఆలస్యంపై ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. బుధవారం ఉదయం పరిగి బస్టాండ్ నుంచి 7.20 గంటలకు బయలుదేరాల్సిన మహబూబ్‌నగర్ బస్సు 8.20 గంటల వరకు రాకపోవడంతో అక్కడ ఉన్న ఆర్టీసీ సిబ్బందిని అడిగినా ఫలితం లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు, పలువురు ప్రయాణీకులు తమ నిరసన తెలిపారు. ఈ విషయాన్ని డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లినా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని ప్రయాణీకులు మండిపడుతున్నారు. సమయానుకూలంగా బస్సులు నడిపించకపోవడం వల్ల తమకు విధి నిర్వహణకు హాజరయ్యేందుకు ఇబ్బంది కలుగుతుందని వారు వాపోయారు. ఇప్పటికైనా ఆర్టీసీ బస్సులు సకాలంలో నడిచేలా అధికారులు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

ఈ వేలంలో దుకాణాల కేటాయింపు

పరిగి, సెప్టెంబర్ 11: పరిగి పట్టణంలోని గంజ్‌రోడ్డులో ఇటీవల నూతనంగా నిర్మాణం చేపట్టిన వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించిన 16 దుకాణాలను ఈ వేలం పద్ధతిలో అద్దెకు కేటాయించారు. మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ ఈ.మల్లేశం, డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్‌రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణిల ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఈ వేలం పద్ధతిలో బిడ్డింగ్‌లు ఆహ్వానించారు. బిడ్డింగ్‌లో అత్యధిక ధర కోట్ చేసిన వారికి దుకాణాలు కేటాయించారు. ఈ వేలం ద్వారా కేటాయింపులతో 16 దుకాణాలకు నెలకు వ్యవసాయ మార్కెట్‌కు రూ.4,31,954 ఆదాయం చేకూరనుంది. ఇందులో 4వ దుకాణం రూ. 34,600లకు అత్యధిక ధరకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి విజయ్‌కిశోర్, సూపర్‌వైజర్లు రాములు, రాజేందర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఈ వేలంలో దుకాణాలు దక్కించుకున్న వారి వివరాలు తెలియజేస్తున్న మార్కెటింగ్ శాఖ అధికారులు

మహిళ ఆత్మహత్య

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 11 : దుద్యాల మండలంలోని సాగారం తండాకు చెందిన ప్రీతిరాథోడ్ అలియాస్ లిలింగ్‌పూయి(24) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపారు. తండాకు చెందిన శివాజీ రాథోడ్ 2016 సంవత్సరంలో ప్రీతిరాథోడ్‌ను ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఇద్దరు కలిసి ముంబాయిలో కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నారు. వారం రోజుల కిందట తండాకు వచ్చారు. కొన్ని నెలల నుండి ప్రీతి రాథోడ్ పుట్టింటికి దూ రంగా ఉన్నానని బాధపడుతూ ఒత్తిడికి గురైంది. ఈ బాధలో ఈ నెల 9వ తేదీ రాత్రి తండాలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

బాధిత కుటుంబాలకు స్పీకర్ పరామర్శ

మర్పల్లి, సెప్టెంబర్ 11 : మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను స్పీకర్ ప్రసాద్‌కుమార్ బుధవారం పరామర్శించారు.మర్పల్లిలోని సింగం శెట్టి చంద్రశేఖర్ గుప్తా, సీనియర్ నాయకుడు మధుకర్‌రెడ్డి తల్లి, అలాగే వీర్‌శెట్టీ తల్లి మృతి చెందారు. అప్పట్లో అందుబాటులో లేక పోవడంతో స్పీకర్ బుధవారం వాళ్ల ఇండ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్ర పటాలకు నివాళులర్పించారు. వారి వెంట మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బెదిరించి బంగారం చోరీ

పూడూరు, సెప్టెంబర్ 11: హైదరాబాద్–బీజాపూర్ హైవే రోడ్డు కండ్లపల్లి స్టేజీ సమీపంలోని నీలగిరి ఫారెస్ట్‌ను సందర్శించడానికి వచ్చిన వ్యక్తులపై గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి దాడిచేసి బంగారం, నగదును తీసుకెళ్లిన ఘటన చన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మధుసూదన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ..పూడూరు మండలం కండ్లపల్లి స్టేజీ వద్ద ఉన్న ఫారెస్ట్‌లోకి చూసేందుకు ఓ కుటుంబానికి చెందిన వారు వెళ్లారు. అదే సమయంలో నెంబర్ లేని స్ప్లెండర్ బైక్ పై ముగ్గురు వ్యక్తులు వచ్చి వారిని బెదిరించి వారి వద్ద ఉన్న తులం బంగారాన్ని, రూ. నాలుగు వేల నగదును తీసుకొని వెళ్లారు. బాధితుడు సాయి కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆర్థిక సాయం మంజూరు

పెద్దేముల్, సెప్టెంబర్ 11: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిన ఇండ్లకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం మంజూరైందని, త్వరలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నట్టు పెద్దేముల్ మండల తహసీల్దార్ కె.కిషన్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.....ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిన ఇండ్లకు సంబంధించి 30 మంది దరఖాస్తు చేసుకోగా ఒక్కొక్కరికి రూ. 16, 500 చొప్పున మండలానికి రూ.4 లక్షల 95 వేలు మంజూరైనట్లు తెలిపారు. మారేపల్లిలో–3, హన్మాపూర్‌లో–1, గాజీపూర్‌లో–1, గోపాల్‌పూర్‌లో–5, బండపల్లిలో–5, గిర్మాపూర్‌లో–1, చైతన్యనగర్‌లో–3, పెద్దేముల్‌లో–1, నాగులపల్లిలో–1, ఊరెంటితాండలో–1కి మొత్తం 22 మందికి, ఇది వరకు 8 మందికి కలిపి 30 మందికి సంబంధించి కూలిన ఇండ్లకు ఆర్థిక సా యం మంజూరైందన్నారు.

మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పరామర్శ..

పెద్దేముల్, సెప్టెంబర్ 11 : మండల పరిధిలోని మారేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు,మాజీ ఎంపీటీసీ కొమ్ము గోపాల్‌రెడ్డి తల్లి లక్ష్మమ్మ మంగళవారంఅనారోగ్యంతో మృతి చెందింది. తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి బుధవారం వారి నివాసానికి చేరుకొని లక్ష్మమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఆయన వెంట మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బి.జనార్ధన్‌రెడ్డి, బీఆర్‌ఎస్టీ సీనియర్ నాయకులు పి.వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పట్లోళ్ల నర్సింహులు, గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు ఉన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

కొడంగల్, సెప్టెంబర్ 11: యోగాతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఆసారాం బాపు సేవా సమితి సభ్యుడు మల్లికార్జున్ తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆసారాం బాపు సేవా సమతి, శంషాబాద్ వారు విద్యార్థులకు యోగా, ధ్యానము, ప్రాణాయామము చేసే విధానాన్ని నేర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రాణించాలంటే జ్ఞాపక శక్తి చాల ముఖ్యమని, దాంతో పాటు ఆరోగ్యం, ఉన్నత విలువలనను అలవాటు చేసుకొటే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మురళీధర్, ఉపాధ్యాయులు కేసీ వెంకటేష్, ఆనంద్‌రావు, గోపీనాథ్, పీడీ అజీజ్ పాల్గొన్నారు.

IN THE HON'BLE HIGH COURT FOR THE STATE OF TELANGANA
AT :: HYDERABAD
I.A. No. 1 OF 2024 IN AS. NO. 186 OF 2022

Between:
Pulasari Sakkamma (Died per L.R. appellant No.2) ...Appellant
AND
P. Vishweshwar Reddy and others
...Respondents/Respondents/Proposed Respondent No. 38 to 41

To,
1. Vishwarekha W/o P. Ramakrishna Reddy Age: 45 years, Occ: Housewife, **...Proposed Respondent No. 39**
2. Chaitanya Reddy S/o Ramakrishnareddy Age: 25 years, Occ: Student, **...Proposed Respondent No. 40**
3. Vindya Sri D/o Ramakrishnareddy Age: 25 years, Occ: Student, **...Proposed Respondent No. 41**

All the above are R/o. Manchirevula (v), Rajendranagar Mandal. now Gandipet, R.R. District.

Please take notice that the Appellants herein has filed I.A. No. 1 of 2024 in A.S. No. 186 of 2022 on the file of the Hon'ble High Court for the State of Telangana, Hyderabad seeking impleadment of you in the A.S. No. 186 of 2022 as the legal representatives of the deceased Respondent No. 7 P. Ramakrishna Reddy. The matter has been posted for your appearance on 23.09.2024. Kindly cause appearance in I.A. No. 1 of 2024 in A.S. No. 186 of 2022 before the Hon'ble High Court for the State of Telangana, Hyderabad either in person or through an advocate on the next date of hearing in A.S. No. 186 of 2022, failing which the matter will be determined in your absence.

//BY ORDER//
VADEENDRA JOSHI (Advocate)
Flat No. 101, Parimala Kunj Apartment, Kachiguda main road Hyderabad–500027.
Phone No.+918885375514.

IN THE HON'BLE HIGH COURT FOR THE STATE OF TELANGANA: : AT : HYDERABAD
AS. NO. 186 OF 2022

Between:
Pulasari Sakkamma (Died per L.R. appellant No.2) ...Appellant
AND
P. Vishweshwar Reddy and 38 others ...Respondents

To,
1. P. Uma Maheshwar Reddy, S/o. Narasimha Reddy, aged about 47 Years, Occ: Business, **...Respondent No. 6.**
2. P.Sharadha, W/o. Narayana Reddy, aged about 75 Years, Occ: Household, **...Respondent No. 9**
3. Bharathamma, W/o. Late P. Nagi Reddy, aged about 55 Years, Occ: Household, **...Respondent No. 13**
4. P. Rama Kiran Reddy S/o. Late P. Nagi Reddy, aged about 34 Years, Occ: Agriculture, **..Respondent No. 14**
5. P. Raghavender Reddy, S/o. Late P. Nagi Reddy, aged about 32 Years, Occ: Student, **...Respondent No. 15**
6. G. Veena, W/o. G. Surender Reddy, aged about 32 Years, Occ: Household, **...Respondent No. 16**

All the above are R/o. Manchirevula Village, Rajender Nagar Mandal, R.R. District.

Please take notice that the Appellants herein has filed A.S. No. 186 of 2022 on the file of the Hon'ble High Court for the State of Telangana, Hyderabad challenging the Decree and Judgment dt. 07.02.2022 passed in O.S. No.705 of 2013 passed by the Ld. III Addl. District Judge, R.R. District. The matter has been posted for your appearance on 23.09.2024. Kindly cause appearance in A.S. No. 186 of 2022 before the Hon'ble High Court for the State of Telangana, Hyderabad either in person or through an advocate on the next date of hearing in A.S. No. 186 of 2022, failing which the matter will be determined in your absence.

//BY ORDER//
VADEENDRA JOSHI (Advocate)
Flat No. 101, Parimala Kunj Apartment, Kachiguda main road Hyderabad–500027. Phone No.+91-8885375514